

# మత్స్యయంత్రం.

కప్పగంతుల మల్లికార్జునరావు

డ్రస్సింగ్ రూంలో అంతా పొగుడుతుంటే, అమృతకు అమ్మ మెడను ఆనందంగా కౌగలించుకోవాలనిపించింది. ఆనందం, దుఖం, కోపం ఏది పట్టలేక పోయినా ఆమె అమ్మ వొడిని ఆశ్రయిస్తుంది. చిన్నప్పటి నుంచీ అది ఆమె అలవాటు.

అమృత తల్లి సుమిత్రపదినిముషాల క్రితం దాకా ప్రేక్షకుల గాలరీలో ముందు వరుసలోఉంది. అమృత కొట్టిన మాచ్ విన్నింగ్ షాట్‌ను చప్పట్లు కొట్టి అభినందించింది. కూతురు గర్వంగా చెయ్యి ఊపితే తను ఊపింది.

**అం**పైర్‌కు షేక్ హాండ్ ఇచ్చి అమృత మళ్లీ తల్లి సీటు వైపు చూచింది. అమ్మ అక్కడలేదు. డాక్టర్ నళినీ కాంత్ కూడా లేడు.

ఏమైంది అమ్మకు? భయం పట్టుకొంది అమృతకు

గెలిచిన సంతోషం మాయమైంది. అమ్మ దగ్గరికి వెంటనే వెళ్లాలన్న ఆత్రుత...

కానీ మీడియావారితో ఇంటర్వ్యూ ముగిసే దాకా తను డ్రస్సింగ్ రూమ్ వదిలి వెళ్లే వీలు లేదు అఫీషియల్స్ ఆనందానికి కారణం అమృతకు తెల్సు ఆమె అన్‌సీసెడ్ ప్లేయర్ ముగ్గురు సీడెడ్ ప్లేయర్స్‌ని వివిధరౌండ్స్‌లో ఓడించి ఇవాళ విజయంతో ఫైనల్స్‌కి చేరుకొంది. అన్నీ సంచలన విజయాలే

అమృత వయసు పదహారు సంవత్సరాలు. ఆమె ఫైనల్స్‌లో గెలిస్తే, తమటోర్నమెంట్ ద్వారా ఒక సంచలన టెన్నీస్ స్టార్ ఆవిర్భవించిందని చెప్పుకోవచ్చు. ఫైనల్‌లో అమృత ఆడబోయేఏది నెండర్ వన్ టెన్నీస్ స్టార్‌తో ఆమె గెలిస్తే తను సీడింగ్ తప్పలేదని చెప్పుకోవచ్చు.

ఎవరెవరో ఆమెను అభినందిస్తున్నారు. పెదవులపై చిరునవ్వు కానీ మనసులో దావానలం...

"వాట్ మిన్ అమృత! ఆనందంతో పొంగిపోవల్సిన సమయలో అదో విధంగా ఉన్నావు. ఎనీప్రోబ్లమ్? ఎవరో అడగనే అడిగాడు.

ఆమె నవ్వింది కానీ సమాధానం ఇవ్వలేదు.

తన సమస్యలను ఎవరితో చెప్పుకో గలదు? ఏమని చెప్పగలదు?

పదిహేను రోజుల క్రితం వరకు అమెకసలు సమస్యలంటే ఏమిటో తెలియదు. దు:ఖం అంటే ఏమిటో తెలియదుఝ

ఆరోజు తల్లితో ప్రాక్టీస్ గేమ్స్ ఆడుతోంది.

సుమిత్ర ఆమెకీ తల్లి మాత్రమే కాదు టెన్నిస్ కోచ్‌కూడా. అమృత కొట్టిన ఒక రిటన్‌షాట్‌ను ఆడేందుకు బాల్ దగ్గరకి అవతల కార్నర్‌కి పరుగెత్తుతూ సుమిత్ర కళ్లు తిరిగి కింద పడింది. స్పృహ తప్పింది.

డాక్టర్ నళినీకాంత్ వచ్చి ట్రీట్ చేసాడు. సుమిత్రకు స్పృహ వచ్చింది.

'అంకుల్ అమ్మకు ఏమయింది.'

చెప్తాను ముందు నేను అమ్మతో మాట్లాడాలి. నువ్వు కాసేపు బయటికి వెళ్లు.


'రహస్యమా' నో నేను వెళ్లను'

వెళ్లాలి తప్పదు ప్లీజ్...'

'అమ్మా అకుల్ చూడు...'

అమ్మ తనని ఉండమంటుందను కొంది. కానీ అమ్మ కూడా అమృతను వెళ్లమనే సౌజ్ఞచేసింది.

వారం వారం కథాప్రభ



కోపంతో టెన్నీస్ కోర్ట్ కెళ్లి బాల్‌ని చితక బాదసాగింది.

అరగంట తర్వాతలోపలికి రమ్మని పలుపొస్తే వెళ్లలేదు. సుమిత్ర ఎలాగో అక్కడికొచ్చింది.

"నాక్కోపమొచ్చింది. నీతో మాట్లాడను ఫో నన్ను రూమ్ నుంచి ఎందుకు వెళ్లి పొమ్మన్నావ్?'

ఎలగో కూతుర్ని శాంతిపజేసింది సుమిత్ర. ఆ టెక్నిక్‌లూమెకు మాత్రమే తెల్సు.

సుమిత్రకు ఏ జబ్బూ లేదని డాక్టర్ చెప్పడు ,సుమిత్ర కూడ చెప్పింది.

వారి మాటల్ని అమృత అప్పుడు నమ్మింది.

అయితే నిన్న మళ్లీ సుమిత్రకు అదేవిధంగా జరిగింది. కళ్లు తిరిగి పడిపోయింది ఈసారి డాక్టర్ అమృతను రహస్యంగా ఒకగదిలోకి తీసుకెళ్లి నిజం చెప్పాడు.

'అమృతా మీ అమ్మది చాలా సీరియస్ జబ్బు. ఆమె ఎక్కడకీ కదలకూడదు. నువ్వు ఆమెను టెన్నీస్ కోర్టులోకి రానివ్వకూడదు. కొత్త కోచ్ నెవరినన్నా అపాయింట్ చేసుకో ఆమెను రేపు సెమీఫైనల్ మాచ్‌కి తీసుకెళ్లకు. ఎక్సయిట్ అవుతుంది. అది ప్రమాదం అండర్‌స్టాండ్!'

'జబ్బు పేరేమిటి?'

'పేరు తెల్సుకొని ఏంచేస్తావ్? ట్రీట్ మెంట్ నేను చెప్తాను ఆమె స్ట్రయిన్ కాకుండా నువ్వు చూచుకో చెప్పానుగా ఆమెను రేపు నీసెమీ ఫైనల్ మాచ్‌కి తీసు కెళ్లకు ' అమృత కు ఏడుపొచ్చింది. అమ్మ

**అప్పాజోస్యుల - విష్ణుభొట్ల ఫౌండేషన్ (యుఎస్ఏ), ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నిర్వహించిన కథల పోటీలో 'కథాప్రభ'కు ఎంపికైన కథ**

ఒడిలో తలపెట్టకొని నిశ్శబ్దంగా ఏడ్చింది

అమ్మ లేపోతే అన్నమే తినలేదు అమృత ఇక రేపు ఏం ఆడ గలదు? నెంబర్ టుసీడ్‌పై ఎలా గెలవగలదు?

ఆటకన్నా, పేరుకన్నా, ప్రైజ్‌మనీకన్నా, ప్రపంచంలో అన్నిటికాన్నా తనకు అమ్మ ముఖ్యం.

'అమ్మా రేపు సెమీఫైనల్‌కు నువ్వు రావడంలేదు'

"ఏం"

"నీ ఆరోగ్యం బాగాలేదు"


'అవును బాగా లేదు బాగా ఉండాలంటే నీ ఆటచూడాలి. నువ్వు గెలవాలి అందుకని రేపు ఉదయం మనం మామూలుగా ప్రాక్టీస్ గేమ్స్ ఆడుతాం కల్సి స్టేడియం దగ్గరికెళ్తాం. నో ఛేంజ్ ఇన్ అవర్ ప్రోగామ్.....'

అమృతను ఎలా మచ్చికచేసుకోవాలో బోల్తా కొట్టించలో సుమిత్రకు బాగ తెల్సు.

'అమృత ప్రతిటోర్నమెంట్‌లో నువ్వు సెమీస్ దాకా బాగా ఆడుతున్నావు. అక్కడ ఓడిపోతున్న ఎందుకో తెల్సా?'

"తెలీదు"

'సెమీఫైనల్లో నీ ప్రత్యర్థులు టాప్ టెన్ ప్లేయర్స్‌లో ఎవరో ఒకరు అవుతున్నారు. వారు గొప్ప ప్లేయర్స్ అన్న భావం నీమనసులో ఉంది. అద బలహీనతగా మారుతోంది. ఒక్క మెడల్‌టైటిల్‌గెలిస్తే చలు ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. నువ్వొక్క విషయం గుర్తు పెట్టుకో ప్రపంచంలోని అంతటి గొప్ప టెన్నిస్ ప్లేయర్ లేదు. నువ్వు ఎవరినైనా జయించ గలవు. భారతంలో అర్జునుడి కథ చెప్పాను కదా? మత్స్యయంత్రంలో గిరగిరా తరుగుతున్న చేప తప్ప అతనికి మరేమీ కన్పిచలేదు. అలాగే నీకు టోర్నమెంట్ టైటిల్ తప్ప మరేమీ కన్పించకూడదు.'




"నువ్వు కూడానా?"

"అవును నువ్వు టెన్నీస్ కోర్టులోకి వెళ్లేక నేను నీ అమ్మను కాను. నీకోచ్‌ని మాత్రమే, నాలక్ష్య నీలక్ష్య అప్పుడొక్కటే నువ్వుటైటిల్‌సాధించటం'

ఆరోజు శమీఫైనల్స్ ఆడుతున్నప్పుడు ఆమె అర్జునుడిని అతని మత్స్యయంత్రంలో చేపని పదే పదే గుర్తుచేసుకుంది. ఆమెకళ్ల ముందు టైటిల్ నిలిచింది. అందుకే నెంబర్ వన్‌టూ సీడ్ పైన విజయాన్ని సాధించగలిగింది.

"మిస్ అమృత ఆర్‌యూ రెడీ"

క్లుప్తమైన సమాధానాలతో ఇంటర్వ్యూ ముగించి ఆమె కారెక్కింది. కళ్లముందు అమ్మ!.... అంతటా అమ్మే!

సుమిత్ర!

......... ......

నడవటం చేతనయిన కొత్తల్లోనే సుమిత్ర టెన్నిస్ రేకెట్‌ను పట్టుకొంది. స్కూల్లో చేరే సమయానికి పిల్లల్లో చాలా పెద్ద ప్లేయర్‌గా పేరొచ్చింది.

"అమ్మాయికి కోచింగ్ ఇప్పించండి ఇంటర్ నేషనల్ స్టార్ అవుతుంది. ఇండియా లో ఉంటే ఆ అమ్మాయి టాలెంట్‌వేస్ట్ అయిపోతుంది. అమెరికాకు వెళ్లండి"ఆమె తల్లి తండ్రులకి అంతా సలహా ఇచ్చారు.

సుమిత్ర తండ్రి ఇండియాలో పెద్ద సైంటిస్ట్. అంతర్జాతీయ ప్రఖ్యాతి ఉంది. ఆమె తల్లి మంచి డాక్టర్.

కావాలను కొంటే వాళ్లు నిముషంలో అమెరికాకు వెళ్లగలరు. కానీ వాళ్లకి ఇండియా అంటే ప్రాణం కనిపెంచిన మాతృభూమికే తమ సేవలను అంకితం చేసుకోవాలని వారికోరిక.

అయిన అందరి బలవంతం వల్ల సుమిత్ర కోసం వాళ్లు అమెరికావెళ్లారు. ఇద్దరినీ అమెరికా ఆదరంగా ఆహ్వానించింది.

సుమిత్ర నువ్వు ఎంత గొప్పదానివైనా నీ మాతృదేశం ఇండియాను మర్చిపోకూడదు ఏం? తలిదండ్రు లిద్దరు కూతురికి నూరిపోసారు.

మంచి కోచ్‌ని పెట్టి కూతురికి శిక్షణ ఇప్పించారు.

జూనియర్‌టైటిల్స్‌ని చాలా గెల్చుకుంది సుమిత్ర. ఆ తర్వాత జూనియంగా ఉంటూనే సీనియర్స్‌తో పెద్ద పెద్ద టోర్నమెంట్స్‌లో విజయాలు సాధించింది. జయంట్ కిల్లర్‌గా ఆమెకు పేరొచ్చింది. ఎప్పటికైనా వింబుల్డన్ టైటిల్ సాధిస్తుందని టెన్నిస్ పండితులు ఊహాగానాలు చేసారు.

ఆసమయంలో ఆమె ఎలా పడిందో వొక నీగ్రో బాక్సర్ ప్రేమ మత్తులో పడింది. అతడిపేరు మార్టిన్. అతనప్పటికే పెద్ద బాక్సింగ్ ఛాంపియన్.

వీళ్లిద్దరి వివాహాన్ని పత్రికలు ఆకాశానికెత్తేశాయి.

"సుమిత్రానువ్వు ఇడియన్‌ని ప్రేమించి పెళ్లి చేసుకుంటే సంతోషించే వాళ్లం. కానీ విధి వ్రాత వేరుగా ఉంది. అమెరికన్ నీగ్రోను పెళ్లి చేసుకొన్నా నువ్వు ఇండియన్‌వని మర్చిపోవద్దు. నీ బిడ్డల్ని ఇండిన్‌గానే పెంచు. ఇది మా కోరిక అమెరికా నీఉ అన్నీ ఇవ్వచ్చు. కానీ నీ మూలాలు ఇండియాలోనే ఉన్నాయి. మర్చిపోకు తల్లదండ్రులు మరోసారి ఆమెకు హితబోధచేసారు.

మార్టిన్ సుమిత్రల వివాహ జీవితం కొన్ని నెలలు బాగానే గడిచింది. ఆమె పెళ్లయిన కొత్తల్లో ఒకటిరెండు మైనర్ టైటిల్స్ గెలిచింది కూడా కానీ తర్వాత మార్టిన్, సుమిత్రను హిసించడం ప్రారంభించాడు. కొత్త తరహా హింస, హింసకాని హింస! వీర హింస!

అతనికి బార్య టెన్నీస్ ఆడటం ఇష్టంలేదు. గెలవటం అసలిష్టంలేదు. అయితే ఆమెను టెన్నీస్ ఆడ వద్దనడు పైగా ప్రతిమాచ్‌కి ఆమెవెంట

వెళ్లేవాడు.


"నువ్వు మాచ్‌ని గెలుస్తానన్న ఆశ ఉందా? ఏమో! నాకైతే లేదు. అసలు నువ్వు ఈ టోర్నమెంట్‌లోకి ఎంటర్ కాకుంటే బాగుండేది. " అస్తమానం అలా అంటూనే ఉండేవాడు.

ఆమె కొట్టిన షాట్స్‌కి ప్రేక్షకులంతా చప్పట్లు కొడ్తుంటే అతను పెదవి విరిచేవాడు జుట్టు పీక్కొనేవాడు కళ్లెర్ర చేసేవాడు.

ప్రత్యర్థి పాయింట్ గెలిస్తే పొంగిపోయి ఎన్‌కరేజ్ చేసేవాడు.

ఆమె గెలిస్తే అంతాలక్ నీ టాలెంట్ కాదు అనేవాడు. ఆమె ఓడితే, నేను ముందే చెప్పను కద ఓడుతావనిఓడిపోయావు అహ్హహ్హా " అంటో ఆనందంచేవాడు

"మహాభారతంలో శల్యుడని ఉన్నాడు. అతనడు కర్ణుడికి సారథి. అతని సారథ్యం ఇలాగే ఉండేది. శల్య సారథ్యం అంటరు ఇలాంటి తత్వాన్ని. కర్ణుడు ఓడిపోవాలని శల్యునికోరిక. అందుకు బలమైన కారణం ఉంది. నీ మార్టిన్ నీభర్త, నీఓటమిని ఎందుకు కోరుకుటున్నట్టుట! అతడిని జాగ్ర త్తగా 'అబ్‌జర్వు' చేయి మానసిక రోగన్ని తెల్సుకొని చికిత్స చేయాలి తలితండ్రులు ఆమెకు సలహా ఇచ్చారు.




మార్టిన్ ఆమెకు తనవెంట బాక్సింగ్ పోటీలకు తీసుకువెళ్లే వాడు అందరి ఎదుట ఆమెగొప్ప టెన్నీస్ ప్లేయర్ అని పొగిడేవాడు "నావిజయానికి కారణం. ... మైడార్లింగ్ సుమిత్ర' అని గొప్పగా చెప్పేవాడు.

కారెక్కగానే పాపులారిటీ పెంచుకోవటానికి ఇదో టెక్నిక్ నామాటలన్నీ నిజాలని వాళ్లలా నువ్వు కూడ నమ్మేయకు' అనేవాడు.

నన్నెందుకిలా హింసిస్తావ్? నీకిష్టంలేపోతే టెన్నిస్ ఆడను. 'అతని ధోరణితో విసుగెత్తి ఆమె ఎన్నోసార్లు అంది.

"నో నో నువ్వు టెన్నిస్ ఆడాలి. అసలు నిన్ను పెళ్లి చేసుకొంది నువ్వు పెద్ద ప్లేయర్‌వి అవుతావనే కదా?"

కానీ భర్త 'శల్యసారథ్యం' వల్ల ఆమె మానసికంగా కృంగి పోసాగింది. క్రమంగా టెన్నీస్‌లో విజయాలన్నా అపజయాల సంఖ్య పెరిగిపోసాగింది. పూర్వపు పట్టుదల ప్రోత్సాహం నశించాయి. పత్రికలు ఆమె ఓటమికి కారణాలు అన్వేషించి ఏవేవో కథలల్లేయి. కానీ ఎవరూ భర్తే ఆమె వోటమికి కారణమని రాయలేదు. పైగా అతడు ప్రోత్సహిస్తున్నా ఆమె పైకి రావటం లేదని తిట్టాయి.

టెన్నీస్ ఆడాలన్నా ఉత్సాహం ఆమెలో ఛస్తున్న సమయంలో

ఆమె అదృష్టం కొద్దీ అమృత కడుపులో పడింది.ఆనందంగా ఆవార్తను మార్టిన్‌కి చెప్పింది "అనుకొంటూనే ఉన్నా ఇలాంటి వార్త ఎప్పుడో చెప్తావని సో... మనం డైవోర్సు తీసుకోవాలన్న మాట!"

"డైవోర్సు ఎందుకు?"

"నువ్వు నీ బిడ్డకు ఫుల్ టైమ్ ఆయాగా మారటానికి నేను ఎలిజబెత్ లాంటి మరో టెన్నిస్ స్టార్‌ని పెళ్లి చేసుకోటనికి- నాకు టెన్నిస్ అంటే ప్రాణం టెన్నిస్‌లో రైజింగ్ స్టార్స్ అంటే మరీ ఇష్టం. ఎలిజబెత్ ఈజ్ ఎ రైజింగ్ స్టార్-యూనో"

ఆమెకు అప్పుడు మార్టిన్ మనస్తత్వం అర్థమయింది పూర్తిగా టెన్నిస్‌లో ఎక్కొచ్చే ఆడపిల్లలంటే అతనికి నచ్చదు అలాంటి వాళ్లను ప్రేమించి నట్టు నటించి, పెళ్లి చేసుకొని వాళ్ల టెన్నిస్ జీవితాన్ని శల్యసారథ్యంతో నాశనం చేయటం అతని హాబీ తనకు ముందు వొక రిద్దరు టెన్నీస్‌స్టార్స్‌ను అలాచేసాడు .=ఇవాళ తనయింది. రేపు ఎలిజబెత్-

ఎలిజబెత్ ను రక్షించాలన్న ఆమెప్రయత్నం ఫలించలేదు. ఆమె అతనిప్రేమ మత్తులో సుమిత్రను అపార్థం చేసుకొని నిందించింది.

జరిగిందేదో జరిగి పోయిది. అంతా విధిలిఖితం అనుకొంటే మనసుకు ఊరట లభిస్తుంది. తల్లితండ్రులు ఊరడించారు సుమిత్రను

'నిజమే నానొసటి రాతనునేనిప్పుడు మర్చలేను. అయితే నా కూతురి పొటస ఏమి రాసిఉందో నాకు తెలియదు. ఏ రాసిఉన్నా దానినిచెరిపేసి నేను కొత్తగా ఈ క్షణంలోదాని భవిష్యతు ను రాస్తున్నాను. నేను సాధిచలేక పోయిన దాన్ని నా కూతురు ద్వారా సాధిస్తాను. దాన్ని నెంబర్ వన్ టెన్నిస్ స్టార్‌ని చేస్తాను. నాలాగా ప్రేమ మత్తులో పురుషుడి ఉచ్చులో పడకుండా చూస్తాను. ఇది నా శపథం. సుమిత్ర ప్రశాతంగా తన నిర్ణయాన్ని ప్రకటించిందా రోజు.

★ ★ ★

అమృత వెళ్లేసరికి సుమిత్ర మంచం మీద కోమాలో పడుకుని ఉంది.

"మూడోసారి వచ్చింది. సీరియస్ సిట్యుఏషన్ నేను చేయగలిగిందంతా చేశాను"

డాక్టర్ నళినీకాంత్ బాధగా అన్నాడు. అతను ఆ ఇంటికి ఎన్నో ఏళ్లుగా డాక్టర్. అంతేకాదు సుమిత్ర తల్లకి బంధువుకూడా.

'అంటే అమ్మచచ్చిపోతుందా?' అమృతకుదు:ఖం పొర్లుకొచ్చింది.

రేపు మీ మేచ్ అయ్యేదాకా నేను బ్రతికించ గలను వైద్యంతో నువ్వు రేపు టైటిల్ గెలిస్తే నీ తల్లి బ్రతికే అవకాశం ఉంది. ఎందుకంటే ఆమె ఆశుభ సమయం కోసం, ఆశుభవార్తకోసమే ఇప్పుడు మరణంతో పోరాడుతోంది.

"కాని అమ్మకు ఇలా ఉంటే నేనెలా ఆడగలను? అమ్మ లేకుండా నేను ఎప్పుడైనా ఆడేనా? ఆడినా గెల గలనా? నాకు చేతకాదు. నాకు టైటిల్‌కన్నా అమ్మ ముఖ్యం'

'నీ టైటిల్‌అమ్మకు ముఖ్యం. ఆ టైటిల్ నువ్వుసధిస్తేనే అమ్మ

బతుకుతుందని చెప్తున్నాను కదా!

రాత్రికి ఆమెకు ఇండియానుంచి బోలెడన్ని అభినందన సందేశాలొచ్చాయి. -ఫైనల్‌కి అంతచిన్న వయసులో చేరుకొన్నందుకు బాగా పొద్దుపోయాక భరత దేశ ప్రభుత్వాధినేత నుంచి కూడ శుభ కామనలతో సందేశం వచ్చింది.

నువ్వు భారత దేశాన్ని చూడనైనాలేదు కదా అమృత. కానీ నిన్ను భారతీయులంతా భారతదేశ స్త్రీవనే భావిస్తున్నారు. నిన్ను చూచి గర్వపడుతున్నారు. నువ్వు గెలవాలని తపిస్తున్నారు. ఇప్పుడు నువ్వు ఆడాల్సింది నీ కోసం కాదు. నీతల్లి కోసం కాదు, నీ దేశకోసం భారతదేశం కోసం.''

మర్నాడు, అమ్మ వెంటరాకుండా, ప్రేక్షకుల గాలరీలో అమ్మ లేకుండా ఫైనల్స్ మేచ్ ఆడటానికి కోర్టులో ప్రవేశించిన అమృతకు అనుక్షణం అమ్మే గుర్తుకొచ్చింది. నీరసం ఆవహించింది.

★ ★ ★

మెయిన్‌కోర్ట్ ప్రేక్షకుల గేలరీ కిట కిట లాడుతోంది. నెంబర్ వన్ సీడ్ ఛాంపియన్ గెలుస్తుందా? అన్ సీడెడ్ 'జయంట్ కిల్లర్' అమృత గెలుస్తుందా?

ఊహాగానాలు.. పందేలు.. పైపందేలు.. జోరుగా సాగేయి.

ఎనభై శాతం మంది అమృత గెలుస్తుందను కొన్నరు. గెలవాలని ఆశిస్తున్నారు. ఆమెకోర్టులోకి రాగానే ఉత్సాహంతో అరిచారు. చప్పెట్లు కొట్టారు. 'టస్' గెలిచి సర్వీస్ కోరుకుంది. అమృత. మళ్లీ చప్పట్లు 'టైమ్' అన్నాడు అంపైర్.

ఫస్ట్ సర్వీస్ ఫాల్ట్, సెకండ్ సర్వీస్‌కూడ ఫాల్టే. డబుల్‌ఫాల్ట్. ఫస్ట్ సెట్‌ను, ఛాంపియన్, సిక్స్-వన్ స్కోర్‌తో అవలీలగా గెలిచింది.

అప్పుడు గుర్తొచ్చింది తను టైటిల్ గెలిస్తే అమ్మ బతికే అవకావం ఉందని-

మొదటి రెండుగేములు విజృంభించి ఆడింది చాంపియన్‌కి ఒక్క పాయింట్ కూడా ఇవ్వలేదు.

ప్రేక్షకుల్లో మళ్లీ ఉత్సాహం... ఆశ!

అయితే ఆ ఆశెంతో సేపు నిలవలేదు. వరుసగా అయిదు గేముల్ని ఛాంపియన్ గెలిచింది. స్కోర్ ఫైవ్-టు-అయింది. ఛాపియన్ ఇంకొక్క గేము గెలిస్తే ఛాంపియన్ షిప్‌ను నిలబెట్టుకుంటుంది.

అమృతకూడా ఆశను వదలేసు కున్నట్లుంది.

అమ్మ....అమ్మ...అమ్మ.. ఆమె మనసు ఏడుస్తోంది.

మూడు పాయింట్లను ఛాంపియన్ గెలుకుంది. జీరో-ఫాల్టీస్టార్ ఆట అయిపోయినట్లే అనుకొని కొంతమంది ప్రేక్షకులు లేచి పోసాగారు.

సర్వ్‌చేయబోతూ అమ్మసీటువైపు చూచింది అమృత.

ఫ్రంట్‌రోలో అమ్మ! కళ్లు మూసుకుని కూర్చుని ఉంది. ఆమె చేతిలో భారతదేశ .జాతీయ జెండా ఉంది. పక్కనున్న డాక్టర్ నళినీకాంత్ ఏదో సంజ్ఞ చేసాడు.

"అమ్మ కోసం నీ మాతృభూమి కోసం నువ్వీ మాచ్ గెలవాలి" నళినీకాంత్ చెప్తున్నట్లుని పించింది అమృతకు.

"అమ్మ బతకాలి" అనుకొంటూ గాలిలోకి బంతి ఎగరేసింది

"నాదేశం గర్వించాలి"అనుకొంటూ కిందికొచ్చిన బాల్‌ను కొట్టింది.

"ఎస్.." జనం ఉత్సాహంగా అరుస్తు చప్పట్లు కొట్టారు. వరుసగా నాలుగు ఎస్‌లతో గేమ్ గెలిచింది. స్కోర్‌ని సమంచేసింది. టైబ్రేక్‌తో రెండో సెట్ గెలిచింది.

అప్పుడు మళ్లీ అమ్మ వైపు చూసింది.

సుమిత్ర కళ్లు తెరిచింది. ఉత్సాహంగా చప్పట్లు కొట్తోంది.

ఆమెచేతిలో జాతీయ జెండా గర్వంగా ఎగురుతోంది.

మూడో సెట్‌లో అమృత మరింత విజృంభించింది.

మత్యయంత్రంలో గిర గిర తిరిగే టైటిల్... అమ్మ... మాతృదేశం... ఈ మూడూ కల్సిన వో విరాట్‌మూర్తి ఆమెను ఆవహించినట్లయింది.



" ఏమండీ, నేను మీ పెళ్లాన్ని కాకపోతే నన్ను ఇంతగా, ప్రేమించేవారా?"

" ఇంతకన్నా ఎక్కువగా ప్రేమించే వాడిని"

" ఆ!!!"

వి.వి. సీతారామదాసు
(గుంటూరు)

ఆరు-రెండు స్కోర్‌తో మూడో సెట్‌ను-మాచ్‌నికూడా గెలిచింది అమృత. అంతే రేకెట్‌ను గాలిలోకి విసిరేసి వొక్క గంతులో వెళ్లి అమ్మ వొడిలో వాలింది.

అమ్మా నేను గెలిచానమ్మా నీకోసం- మనదేశం కోసం...టైటిల్‌ని గెలిచాను అమ్మ వొళ్లో తలపెట్టుబని పెద్దగా ఏడుస్తూ అరిచింది అమృత

సుమిత్ర కూతురును ముద్దుపెట్టుకొంది. ప్రేమగా మరింత దగ్గరగా తీసుకొంది.

ఈక్షణం కోసమే నేను బతికానమ్మా మినాన్న ఈ దృశ్యాన్ని చూచి సిగ్గుతో తలవంచుకోవాలి. వంచుకుంటాడు. కానీ అమృత ఇంతవరకు నేను నాకోసం నీకు ఆటనేర్పాను. వ్యామోహాలకు పోకుండా ఉండటానికి నీకు నేనే సర్వస్వమన్నట్లు పెంచను. నువ్వు నాకోసం బతికావు. నకోసం ఆడావు. నన్ను చూచి నువ్వుప్లేయర్‌గా ఈరోజు బ్రతికావు నేను నీగెలుపు కోస బతికాను. కానీ నేనింక నీకు శాశ్వతంకాదమ్మా, నీమాతృదేశం శాశ్వతం. నువ్వు ఆడాల్సిందీ, గెలవాల్సిదీ నీమాతృదేశం కోసం. నువ్వు ఇక తలదాచుకోవల్సింది నీ కన్న తల్లి వొడిలో కాదు ప్రజల మనస్సుల్లో.

ఈక్షణం నుంచీ నీ మత్స్య యంత్రంపు గురి లక్ష్య ఏమిటో తెల్సా? నీమాతృదేశం ఆదేశం గౌరవం లక్ష్యంగా నువ్వు ఆడాలి. గెలవాలి ఆస్ఫూర్తి నీకు విజయాలని సాధించి పెడ్తుంది.

టైటిల్ అందుకొన్నాక జాతీయ పతాకానికి వందనం చేస్తున్న అమృతను చూచి మురిసిపోయింది సుమిత్ర.

"మాతృదేశాన్ని గురించి ఇంత చెప్పేవు కదా? నాకు మన మాతృదేశాన్ని చూడాలని ఉంది. ఎప్పుడు వెళ్దాం?' అమృత అడిగింది తల్లిని.

చాలాసేపు సమాధానం ఇవ్వలేదు సుమిత్ర ఆలోచించి ఆలోచించి చివరికి మెల్లగా అంది ఇప్పుడుకాదు.

సుమిత్ర అలా ఎందుకు అందో ఎంత ఆలోచించినా అర్థంకాలేదు అమృతకు! ●